aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people.
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com – 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
28-03-2026
సంపుటి : 01 సంచిక : 6 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



## నేడు అసెంబ్లీలో
# పద్దులపై చర్చ

- ఉదయం 10 గంటలకు సమావేశాలు ప్రారంభం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2025-26 ఖర్చులకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రజెంట్ చేస్తారు.

హైదరాబాద్ మార్చి 27( మహా ప్రభ )
అసెంబ్లీలో శనివారం పలు పద్దులపై చర్చించనున్నారు. ఉదయం 10 గంటలకు సమావేశాలు ప్రారంభం కాగానే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 2023-24, 2024-25 వార్షిక నివేదికలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టనున్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్ (థర్డ్ అమెండ్‌మెంట్ ) బిల్, 2026ను మంత్రి సీతక్క, తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబులిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్, 2026ను మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-మిగతా 3 లో

## అంగరంగ వైభవంగా
# సీతారామ కళ్యాణం

### పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డిదంపతులు

- రూ.351 కోట్లతో ఆలయ తొలిదశ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల, సురేఖ, శ్రీహరి
- భద్రగిరికి పోటెత్తిన భక్తులు.. కిక్కిరిసిన మిథిలా స్టేడియం
- నేడు శ్రీరామ పట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / భద్రాచలం మార్చి 27( మహా ప్రభ )
భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గీత దంపతులు తానీషా కాలం నాటి ఆనవాయితీని కొనసాగిస్తూ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను కళ్యాణ క్రతువు నిమిత్తం సమర్పించారు. దీనికి ముందు సీఎం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం రూ.586 కోట్లతో చేపట్టే ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా

-మిగతా 3 లో







## సిద్దిపేటపై
# కాంగ్రెస్ గురి


### పార్టీ అభ్యర్థి గెలిస్తే మంత్రి పదవి ఇస్తానన్న ముఖ్యమంత్రి

- 35 ఏండ్లుగా గెలుస్తున్న కేసీఆర్ కుటుంబ సభ్యులు
- హరీశ్‌రావుకు చెక్ పెట్టేలా వ్యూహాలు
- ఈ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని కవిత ప్రకటన

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి మార్చి 27( మహా ప్రభ )
సిద్ధిపేటలో పాగా వేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. మూడు దశాబ్దాలకు పైగా కేసీఆర్, హరీశ్‌రావు గెలుస్తూ తమ కంచుకోటగా కాపాడుకుంటున్న సిద్ధిపేటను హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాలు పన్నుతున్నారు. అందులో భాగంగానే సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన సందర్భంగా సిద్ధిపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. దాంతో సిద్ధిపేటలో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి.

-మిగతా 3 లో





## ఇండియా స్ఫూర్తితో
# కృషి చేయాలి

- ప్రధాని మోడీ
- ఇంధన సంక్షోభ నేపథ్యంలో రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష
- పలు రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్

న్యూఢిల్లీ మార్చి 27( మహా ప్రభ )
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని మోడీ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు మినహా మిగిలిన రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. యుద్ధంతో ఇంధన సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో రాష్ట్రాల సన్నద్ధతపై, వారి ప్రణాళికల పై సమీక్ష జరిపారు. టీమ్ ఇండియా స్ఫూర్తితో ఈ కృషిలో సమన్వయం సాధించడమే ఈ వీడియో సమావేశం లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సుమారు రెండున్నర గంటల పాటు చర్చలు కొనసాగాయి. పశ్చిమాసియా యుద్ధం వేళ ఇంధన సంక్షోభం, తదితర అంశాలపై చర్చించారు.పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలపై మాట్లాడారు. దీనిలో భాగంగా పీఎం మోడీ మాట్లాడుతూ... కలిసికట్టుగా పని చేస్తేనే పరిస్థితులను అధిగమించొచ్చన్నారు.

-మిగతా 3 లో

## నేటి నుంచి ఐపీఎల్

### హైదరాబాద్, బెంగళూరు మధ్య తొలి పోరు



బెంగళూరు మార్చి 27( మహా ప్రభ )
అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రికెట్ పండుగ రానే వచ్చింది. మండు వేసవిలో ఇంటిల్లిపాదిని అలరించేందుకు అన్ని హంగులతో ఐపీఎల్ ముస్తాబైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తూనే ఐపీఎల్ మజాను పొందేందుకు ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. 18 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని 19వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న ఐపీఎల్..ఈసారి మరింత జోష్‌ను అందించడం ఖాయంగా

-మిగతా 3 లో

## హెచ్-1బీ వీసాదారుల వేతనాల

విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..

3 లో




## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

- అతి పిన్న వయస్కుడిగా రికార్డ్



కాఠ్‌మాండూ మార్చి 27( మహా ప్రభ )
'బాలెన్'గా ప్రసిద్ధుడైన బాలేంద్ర షా నేపాల్ ప్రధానిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. తన ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామచంద్ర పౌదెల్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.నేపాల్ ఉప రాష్ట్రపతి, సీజేఎన్, మాజీ ప్రధానులు, తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

-మిగతా 3 లో


## పకడ్బందీగా పెట్రో ఉత్పత్తుల సరఫరా



- రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు
- పీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చి 27( మహా ప్రభ )
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశంలో ఇందన సంక్షోభంపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

-మిగతా 3 లో



## పెరుగుతున్న ఉద్రిక్తతలు

- చర్చలంటూనే అమెరికా, ఇజ్రాయిల్ దాడులు
- రెండు దేశాలకూ ఇరాన్ గట్టి సమాధానం
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై స్ట్రైక్స్
- హార్ముజ్‌లో పాకిస్తాన్ జెండాతో అమెరికాకు చమురు ట్యాంకర్
- క్షిపణులతో దాడి చేసిన ఐఆర్‌జీసీ
- మరో పదిరోజులు యుద్ధానికి విరామం : ట్రంప్ ప్రకటన
- ఇజ్రాయిల్ సైన్యం కుప్పకూలే ప్రమాదం : ఐడీఎఫ్ చీఫ్ హెచ్చరిక

వాషింగ్టన్,టెహ్రాన్ మార్చి 27( మహా ప్రభ )
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు, హెచ్చరికలను ఇరాన్ ఏ మాత్రం లెక్క చేయట్లేదు. ప్రతిదాడులతో గట్టి సమాధానం చెప్తోంది. టెహ్రాన్‌లో బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. పశ్చిమ ఇరాన్‌లో క్షిపణి ప్రయోగ, నిల్వ కేంద్రాలపై కూడా దాడులు చేశామని ప్రకటించింది. ఇక ఇరాన్.. యూఎస్ మిత్ర దేశాలపై విరుచుకుపడుతోంది.శుక్రవారం కూడా ఈ దాడులను కొనసాగించింది. బహ్రెయిన్, ఖతార్, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలపై క్షిపణుల్ని ప్రయోగించింది. మరోవైపు పర్షియన్ గల్ఫ్‌లో మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

అవి అమెరికాకు ఇచ్చిన కానుకలు:ట్రంప్

ఇరాన్ తన ఇంధన కేంద్రాలు, చమురు నిల్వలపై దాడులను తప్పించుకోవాలంటే చర్చలు ఒక్కటే మార్గమని చెప్పారు. లేకుంటే వారి ఇంధన కేంద్రాలను నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. "హార్ముజ్ జలసంధి నుంచి ఎనిమిది చమురు నౌకలను వెళ్లేందుకు ఇరాన్ అనుమతించింది. ఇది అమెరికాకు ఇరాన్ ఇచ్చిన

-మిగతా 3 లో

## ఏప్రిల్ 25న
# పార్టీ ప్రకటన

### పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా



- మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

నిజామాబాద్, మార్చి 27( మహా ప్రభ )
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు

-మిగతా 3 లో

## బచ్చురాజ్ పల్లి లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**నిజంపేట – మార్చి 27 ( మహాప్రభ )** నిజాంపేట మండల బచ్చురాజ్ పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పంచలోహ విగ్రహాలను దాతగా గ్రామ సర్పంచ్ శైలజ– శ్రీనివాస్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం జరిగింది.ఆలయాన్ని అందంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజలు,హారతులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కమిటీ సభ్యులు ఎంతో కృషి చేశారు.ఈ మహోత్సవం భక్తి,ఐక్యత సంప్రదాయాల ప్రతీకగా నిలిచిందని కమిటీ తెలిపారు.

## సొంతగూటికి చేరుకున్న రెండో వార్డ్ కౌన్సిలర్



**రామాయంపేట – మార్చి 27 ( మహాప్రభ )** రామాయంపేట మున్సిపాలిటీ రెండోవాడు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీనీ వీడి 24 గంటలు గడవకముందే సొంత గూటికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని,కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడుతుందని, టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లను భయపెట్టి తమ పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు,రెండున్నర సంవత్సరాలు ఇలాంటి అభివృద్ధి పనులు జరగలేదని,సీఎం రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే కూడా మాటలకే పరిమితమయ్యారని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసం పోయింది అని తెలియజేశారు.ఈ యొక్క సమాజంలో బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**సరూర్ నగర్ – మార్చి 27( మహా ప్రభ )** శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీ అసోసియేషన్లు ఘనంగా నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని భక్తి శ్రద్ధలతో వీక్షించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బీజేపీ నాయకులు, కాలనీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

## నిమ్మగూడెంలో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుక

**మహాముత్తారం,మార్చి 27( మహా ప్రభ )** ముత్తారం మండలంలోని నిమ్మగూడెంలో అంగరంగ వైభవంగా అభిజిత్ లగ్న ముహూర్తంలో అర్చకులు ఘనంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించడం జరిగింది. వేదమంత్రాల నడుమ స్వామివారికి కల్యాణోత్సవం జరిగింది.భక్తి పరవశంతో ఆలయం నిండిపోయింది .గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి రాజేష్ , ఉప సర్పంచ్ హాట్కర్ బికోజి, వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
జుఅస

# ప్రతి రైతుకు న్యాయం చేస్తాం, ధైర్యాన్ని కోల్పోవద్దు

**-వర్కాల గ్రామ రైతులకు నష్టపరిహారం పంపిణీ**
**-- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



**దేవరకొండ మార్చి 27( మహా ప్రభ )** చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహార చెక్కులను ఈరోజు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు. చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కాల గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 73 పరిధిలో భూములు కోల్పోయిన 15 మంది రైతులకు మొత్తం రూ. 3 కోట్ల 4 లక్షల 50 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోందని, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. రైతులు అందుకున్న నష్టపరిహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు. దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయితే వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుతో పాటు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు శాశ్వత సాగునీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే

# అవసరానికి మించి గ్యాస్ నిల్వ చేసుకోవద్దు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి.

**-మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు.**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా మార్చి 27( మహా ప్రభ )** మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు కలెక్టర్.
ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించండి మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యల్ పి జి గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (యల్ పి జి )సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 యల్ పి జి గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.
జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రజలు గమ నించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు.. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు.. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు.వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృధానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

## మెదక్ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు.



**మెదక్ జిల్లా మార్చి 27( మహా ప్రభ )** మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా జరిగింది. ఆలయ పూజారి ఆధ్వర్యంలో వేదపండితులు అభిజిత్ లగ్నంలో సంప్రదాయబద్ధంగా కళ్యాణ తంతును నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఉదయం 11:00 గంటలకు సీతారాములను పల్లకీలో తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు.సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ తంతును భక్తులు ఆనందభరితంగా తిలకించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలిపారు.శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయన గుణగణాలను అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రభుత్వం పేద ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్లు మాయ గంగామణి మల్లేశం,కొట్టాల. లలితమ్మ విశ్వం,పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ మల్లేశం,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు

**- మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్**



**గడ్డి అన్నారం మార్చి 27( మహా ప్రభ )** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తన సొంత నిధులతో నిర్వహిస్తున్న 100 రోజుల దోమలపై యుద్ధం కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా గడ్డి అన్నారం కమలానగర్ కాలనీలో ఫాగింగ్ నిర్వహించారు. దోమల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు ఉపశమనం కలిగించేలా తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించినందుకు కాలనీ వాసులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సేవే లక్ష్యంగా నాడు నేడు ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇండియా స్ఫూర్తితో కృషి చేయాలి

మొదటి తరువాయి

ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కాపాడుకోవడమే ప్రాధాన్యమని, ప్రజాప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా అంతా పని చేయాలని తెలిపారు. ఎరువుల నిల్వ, పంపిణీపై ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేయాలని రాష్ట్రాల సీఎంలకు మోడీ ఆదేశించారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యూపీ, పంజాబ్, గుజరాత్, జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్నందున ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలు పాల్గొనలేదు. అలాగే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు కూడా పాల్గొన్నారు. కాగా ఎన్నికలు జరిగే ఈ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత చీఫ్ సెక్రెటరీలతో విడిగా క్యాబినెట్ సెక్రెటేరియట్ సమావేశం జరపనుంది. మార్చి 25న ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించి పశ్చిమాసియాలో తలెత్తిన పరిస్థితులను వివరించింది. ఇంధన సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, సవివరమైన ప్రణాళికలను ఆ సమావేశంలో వివరించారు. ఈ ఇంధన సంక్షోభం సుదీర్ఘ కాలం కొనసాగే అవకాశం వుందంటూ ఈ నెల 23న లోక్‌సభలో మాట్లాడుతూ ప్రధాని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో అందరం కలిసి ఎలా ఎదుర్కొన్నామో ఇప్పుడు కూడా దేశం అందుకు సన్నద్ధంగా వుండాలని కోరారు.

## నేటి నుంచి ఐపీఎల్

మొదటి తరువాయి

కనిపిస్తున్నది. పొట్టి ప్రపంచకప్‌తో కోట్లాది మంది అభిమానుల కల నెరవేరిన వేళ ఐపీఎల్ రెట్టింపు క్రేజ్‌తో దుమ్మురేపే అవకాశముంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్‌కు అధికారికంగా తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి ఎలాంటి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ సాదాసీదాగా మొదలుకానుంది.

గతేడాది తొక్కిసలాటలో మరణించిన 11 మందికి నివాళిగా ఈసారి ప్రారంభ కార్యక్రమాన్ని మినహాయించారు. వారికి మద్దతుగా నిలిచేందుకు స్టేడియంలో 11 సీట్లను మృతుల కుటుంబాలకు కేటాయించారు. దీనికి తోడు మ్యాచ్ రోజు ఆర్‌సీబీ ప్లేయర్లంతా 11 నంబర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన ఆర్‌సీబీ మరోమారు అదే ఫీట్‌ను పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే అవకాశమున్న చిన్నస్వామిలో సన్‌రైజర్స్‌ను తొలి పోరులో ఎలా ఎదుర్కొవాలనే దానిపై దృష్టి పెట్టింది. స్టార్ బౌలర్ల గైర్హాజరీలో ఇరు జట్లు ఒకింత బలహీనంగా కనిపిస్తున్నా.. బ్యాటింగ్ పరంగా చాలా బలంగా ఉన్నాయి. చిన్నస్వామి ఫ్లాట్ వికెట్‌పై ఈసారి 300 మార్క్ టచ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు ఇషాన్ కిషన్, అభిషేక్‌శర్మ, హెడ్, క్లాసెన్‌తో హైదరాబాద్ దుర్భేద్యంగా కనిపిస్తుంటే..కోహ్లి, డేవిడ్, సాల్ట్, బెతెల్, రజత్, షెఫర్డ్‌తో ఆర్‌సీబీ అంతే పటిష్టంగా ఉంది.

## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

మొదటి తరువాయి

నేపాల్ 47వ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 35 ఏండ్ల షా ఆ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ సృష్టించారు. గురువారం ఆయన ప్రతినిధుల సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపు!

### విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..




**వాషింగ్టన్**

అమెరికాలో పనిచేస్తున్న హెచ్-1బీ వీసాదారులు, ఇతర విదేశీ కార్మికుల వేతనాలు పెంచాలని యోచిస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఆ దేశ కార్మిక శాఖ ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం అమెరికన్లకు ఆయా కంపెనీలు తక్కువ వేతనాలు చెల్లించడం, జీతం ఎక్కువ డిమాండ్ చేసిన వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి తక్కువ వేతనానికి పనిచేసే వలస కార్మికులను నియమించుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దానిని నిరోధించడానికి అమెరికా కార్మిక శాఖ ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.దీని కారణంగా అమెరికా దేశస్థులకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు రావడమే కాక, వారికి ఉద్యోగ భద్రత ఏర్పడుతుందని పేర్కొన్నది. ఈ కొత్త నిబంధనల ప్రకారం అమెరికాలోని కంపెనీలు హెచ్-1బీ వీసా, కొన్ని రకాల గ్రీన్‌కార్డు విభాగాలకు చెందిన విదేశీ కార్మికులను నియమించుకుంటే వారికి గణనీయంగా అధిక వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలి. అమెరికన్ల జీతాలను తగ్గించడాన్ని నిరాకరించే లక్ష్యంతో ట్రంప్ యంత్రాంగం ఈ నిబంధనలను ప్రతిపాదించిందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ చర్య విదేశీ కార్మికులకు అమెరికన్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందేలా నిర్ధారిస్తుందని పేర్కొన్నది.

## నేడు అసెంబ్లీలో పద్దులపై చర్చ

మొదటి తరువాయి



ప్రవేశపెట్టనున్నారు. తర్వాత హోం, రవాణా, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం తదితర శాఖల పద్దులపై చర్చిస్తారు. అంతిమంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2025-26 ఖర్చులకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రజెంట్ చేస్తారు.

## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం

మొదటి తరువాయి

రూ.351 కోట్లతో పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, దనసరి సీతక్కతో కలిసి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ పనులను పూర్తి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా ప్రకటించారు.

**మిథిలా స్టేడియం కళ్యాణ శోభితం**

భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతారామస్వామి తిరుకళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నలుమూలలు, వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల తర్వాత శంకు, చక్ర, ధనుర్బాణాలను ధరించి సీతారామ, లక్ష్మణ సమేతంగా ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి పల్లకీలో మిథిలా స్టేడియంలోని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం గావించి కళ్యాణం కోసం ప్రత్యేకంగా



తయారు చేసిన వస్త్రాలను సీతారాములకు ధరింప చేశారు. భక్త రామదాసు చేయించిన చింతాకు పతకం సీతమ్మకు, పచ్చల హారం రామయ్యకు అలంకరించారు. లక్ష్మణుడికి రామమాడ ధరింపజేశారు. చైత్రశుద్ధ నవమి అభిజిత్ లగ ముహూర్తం రాగానే వధూవరులైన సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. అనంతరం శ్రీరామదాసు చేయించిన మూడు బొట్లు ఉన్న మంగళసూత్రానికి పూజలు నిర్వహించి, ఆ తాళిని సీతమ్మ వారి మెడలో కట్టడంతో కల్యాణ క్రతువులో కీలక ఘట్టం ముగిసింది. ముత్యాలు కలిపిన, గోటితో ఒలిచిన తలంబ్రాలను వధూవరులైన సీతారాములపై పోశారు. సీతారాములకు తాత్కాలిక నివేదన ఇచ్చి, బ్రహ్మముడి వేసి మంగళహారతి అందించారు. తర్వాత సీతారాములను వేడుకగా పల్లకీలో భద్రాచలం వీధుల్లో ఊరేగించి ఆలయంలోనికి తీసుకెళ్లారు. శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారికి పట్టాభిషేకం నిర్వహిస్తారు. దీనికి రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా హాజరుకానున్నారు.

## సిద్దిపేటపై కాంగ్రెస్ గురి

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మాజీ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత సైతం సిద్దిపేట నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. దాంతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, కవిత నూతనంగా ఏర్పాటు చేసే పార్టీ పోటీ పడనున్నాయి. సీఎం వ్యాక్తలు రాజకీయ చర్చకు తెరలేపారు. అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండున్నరేండ్లు గడువు ఉన్నప్పటికీ సిద్దిపేట నియోజకవర్గంలో పోటీపై ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఇప్పటినుంచే సవాళ్లు.. ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. బీఆర్‌ఎస్ ముఖ్యనేత హరీశ్‌రావు ఈ నియోజకవర్గం నుంచి ఓటమి లేకుండా వరుసగా విజయం సాధిస్తూ బీఆర్‌ఎస్‌కు కంచుకోటగా మార్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ ఆయన తన పట్టును నిలబెట్టకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఏడు చోట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల గెలుపులో హరీశ్‌రావుదే కీలక పాత్ర. ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లోనూ బీఆర్‌ఎస్ పట్టు నిలుపుకుంది. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. 'సిద్దిపేటలో 35 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబానికి అధికారం కట్టబెట్టారు.. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి' అని ప్రజలను కోరుతూ మంత్రి పదవి ఆఫర్ ఇచ్చి పరోక్షంగా హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. ఇందుకు స్పందించిన హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే సిద్దిపేట నుంచి పోటీకి దిగాలని ప్రతి సవాల్ విసిరారు.

సిద్దిపేటలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తులు..

సిద్దిపేట నియోజకవర్గంలో ఎలాగైనా హరీశ్‌రావును ఓడించి కాంగ్రెస్ గెలవాలనే లక్ష్యంగా మంత్రి పదవిని నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి ఆశ చూపారు. ఇక ఆ దిశగానే కాంగ్రెస్ పార్టీ కసరత్తులు చేస్తున్నది. ఉమ్మడి జిల్లాలో నారాయణఖేడ్, మెదక్, అందోలు, హుస్నాబాద్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచిన పొన్నం ప్రభాకర్ మంత్రిగా కొనసాగుతున్నారు. దాంతో ఎలాగైనా సిద్దిపేట నియోజకవర్గంలో హరీశ్‌రావును ఓడించాలని మంత్రి పొన్నం పథకం రచిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటనతోనే బహిర్గతమైంది. కాగా, సంగారెడ్డి, సిద్దిపేట, నర్సాపూర్, జహీరాబాద్, దుబ్బాక, పటాన్‌చెరు, గజ్వేల్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రితో పాటు పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పాదయాత్ర-శ్రమదానం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించడంతో పాటు సిద్దిపేట, మెదక్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రణాళికలు రచిస్తున్నారు.

## ఏప్రిల్ 25న పార్టీ ప్రకటన

మొదటి తరువాయి

. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## పెరుగుతున్న ఉద్రిక్తతలు

మొదటి తరువాయి

'కానుక' అని చెప్పుకొచ్చారు.

**ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ**

అమెరికా, ఇజ్రాయెల్‌లపై ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. ఆ రెండు దేశాలవి ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదమని అభివర్ణించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితికి ఇరాన్ ఓ లేఖ రాసింది. తమ దేశ సీనియర్ ఉన్నతాధికారులు, విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చి, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాగెర్ ఘాలిబాఫ్‌లను హత్య చేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ కుట్ర పన్నాయని ఆ లేఖలో పేర్కొంది. ఈ లేఖను ఐక్యరాజ్యసమితి (యూఎన్) సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్, యూఎన్ భద్రతా మండలి అధ్యక్షుడికి యూఎన్‌లోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి అమీర్ సయ్యిద్ ఇరావని గురువారం అందించారు. ఈ వివరాలతో ఇరాన్ అధికారిక న్యూస్ ఛానల్ ఒకటి వార్తా కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇజ్రాయిల్‌లు ఉద్దేశపూర్వకంగానే ఈ హత్యలకు పాల్పడుతున్నాయని వివరించింది. ఈ విధంగా కుట్రలు చేయడం అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేసింది. ఒకవేళ ఇరాన్ హై ర్యాంకింగ్ అధికారులపై దాడులు జరిగితే, అది శాంతియుత అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తుందని హెచ్చరించింది. అరబ్ దేశాల తీరుపై కూడా ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా సైన్యానికి సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సహకారాన్ని అందించడం విచారకరమని పేర్కొంది. ఈ అరబ్ దేశాలు అంతర్జాతీయ చట్టాలను కాలరాస్తున్నాయని వివరించింది. సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు అమెరికాకు సైనికపరమైన ఆశ్రయం ఇవ్వడాన్ని ఆపాలని సూచించింది.

## పకడ్బందీగా పెట్రో ఉత్పత్తుల సరఫరా

మొదటి తరువాయి

పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాల బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్టు తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆస్పత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్టు వివరించారు. స్టాక్, రోజువారి వినియోగంపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందనీ, ప్రస్తుతం 1,88,210 కిలోలీటర్ల నిల్వలు ఉన్నట్లు సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు,చమురు,గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామన్నారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు సీఎం మోడీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఏడెన్ జలసంధికి పోరు విస్తరణ !




అమెరికా–ఇజ్రాయిల్ ప్రారంభించిన ఏకపక్ష దాడులు, వాటికి ఇరాన్ ప్రతిఘటన నేటితో 28వ రోజులో ప్రవేశించింది. ట్రంప్ ముందే చెప్పినట్లు నాలుగు లేదా ఐదు వారాలు దాడులు కొనసాగించటం, సాధ్యమైన మేరకు ఇరాన్‌కు నష్టం కలిగించే దుష్ట ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నిదాడులు చేసినా ఇరాన్ తగ్గటం లేదు. అనూహ్యరీతిలో ఎదురుదాడులు చేస్తోంది. దాంతో దిక్కుతోచక ఓటమిని అంగీకరిస్తూ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే చివరిగా భీకరదాడులు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరింపులకు దిగుతోంది. తమ ఆయువుపట్టు మీద జరుపుతున్న దాడులకు ప్రతిగా తాము ఇజ్రాయిల్ అణు మౌలిక సదుపాయాల వ్యవస్థమీద దాడి చేసినట్లు రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించారు. హార్ముజ్ జలసంధి మీద అదుపు సాధించేందుకు నాలుగు అవకాశాలను అమెరికా పరిశీలిస్తోంది. ఒకటి చమురు కేంద్రం ఖార్గ్ దీవి ఆక్రమణ, జలసంధిని అదుపు చేసే కేంద్రం, బంకర్లు ఉన్న లారక్ దీవిపై దాడి, జలసంధికి పశ్చిమ మార్గంగా ఉన్న రెండు దీవుల ఆక్రమణ, నాలుగవది ఇరాన్ నౌకల దిగ్బంధం. ఇందుకోసం ఐదువేల మంది మెరైన్, వెయ్యి మంది వైమానిక కమాండర్లను దించి ఇరాన్ దీవులను పట్టుకొనేందుకు అమెరికా పూనుకుంది. దానికి ప్రతిచర్యలకు ఇరాన్ పాల్పడు తోంది. భూతల దాడులు, ఇరాన్ ఆక్రమణ గురించి కూడా ఆలోచిస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ పరిణామాలతో గురువారం నాడు మరోసారి ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు బ్రెంట్ రకం 105 డాలర్లు దాటింది. ఇంథన మౌలిక సదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు నిలిపివేస్తానని ట్రంప్ చేసిన ప్రకటన అదనపు బలగాలను రప్పించేందుకు వేసిన ఎత్తుగడ అన్నది తేలిపోయింది. తమ దీవుల మీద దాడిచేస్తే హర్మూజ్ జలసంధిలో మందుపాతరలు పెట్టి పేల్చివేస్తామని, రక్తపుటేరులు పారిస్తామని టెహరాన్ ప్రకటించింది. అంతేకాదు, ప్రపంచ చమురురవాణాలో పదిశాతం నౌకలు ప్రయాణించే బాబ్ అల్ మండాబ్ జలసంధిని కూడా దిగ్బంధనం చేస్తామని అందుకు గాను ఎమెన్‌లో ఉన్న తమ అనుయాయులు సిద్ధంగా ఉన్నట్లు కూడా స్పష్టం చేసింది. అక్కడి నుంచే ఏడెన్ జలసంధి ప్రారంభమవుతుంది. అదే జరిగితే ఈజిప్టులోని సూయజ్ కాలువ బదులు ఆఫ్రికాలోని గుడ్‌హోప్ అగ్రం చుట్టూ నౌకలు తిరిగి రావాల్సి ఉంటుంది. మధ్యధరా సముద్రంతో ఎర్ర సముద్రాన్ని అనుసంధానిస్తూ తవ్వించే సూయజ్ కాలువ. ఐరోపా, ఇతర ఖండాల నుంచి వచ్చే నౌకలు ఎర్ర సముద్రం నుంచి ఏడెన్ గల్ఫ్ ద్వారా హిందూ మహా సముద్ర ప్రాంతమైన అరేబియా సముద్రంలో ప్రవేశిస్తాయి. గతంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులు చేసినపుడు ఎమెన్‌లోని హౌతీ సాయుధ దళాలు ఇజ్రాయిల్ తీరానికి వెళ్లేందుకు ఆ ప్రాంతానికి వచ్చిన కొన్ని నౌకల మీద దాడులు చేసి ముంచివేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అంతకంటే తీవ్ర స్థాయిలో చర్యలుండే అవకాశముంది. అమెరికా–ఇజ్రాయిల్‌ను అదుపు చేయటంలో ఐరాస విఫలమైంది. భారత్ వంటి దేశాలు వత్తిడి తెచ్చేందుకు పూనుకోకపోవటంతో తమకు ఎదురులేదన్నట్లుగా ట్రంప్–నెతన్యాహు రెచ్చిపోతున్నారు. ఉన్మాదంతో వ్యవహరిస్తున్న తమ శత్రువును అదుపులో ఉంచేందుకు బాబ్ అల్ మండాబ్ జలసంధిని కూడా మూసివేయక తప్పదని ఇరాన్ ప్రకటించింది. ఈ జలసంధి ఇరుకుగా ఉంటుంది, వెడల్పు 29 కిలోమీటర్లు మాత్రమే. దాడులు చేయటం సులభం. ఈ జలసంధి ద్వారా జరిగే ముడి చమురు, ఉప ఉత్పత్తుల రవాణాలో అరవై శాతం ఐరోపా, అమెరికా దేశాలకు, మిగిలింది ఆసియాకు జరుగుతోంది. అందువలన దీన్ని ఆటంకపరిస్తే సెగ అందరికీ తగులుతుంది. రాజధాని సనాతో సహా ఎమెన్‌లో కీలకమైన ప్రాంతాన్ని ఇరాన్ అనుకూల హౌతీ దళాలు అదుపు చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న ఇరాన్ అన్ని హద్దులను దాటుతున్నదని గల్ఫ్ సహకార మండలి(జిసిసి)మండిపడింది. ఇన్ని రోజుల తర్వాత ఈ ప్రకటన వెనుక కచ్చితంగా అమెరికా వత్తిడి ఉందన్నది స్పష్టం. అయితే అన్యాయంగా అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్నదాడుల గురించి మౌనం దాల్చటం గర్హనీయం, అమెరికాకు లొంగిపోవటం తప్ప మరొకటి కాదు. తమ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలు నెలకొల్పు కొనేందుకు అవకాశమివ్వటం ఆ దేశాలు చేసిన చారిత్రక తప్పిదం. అక్కడి నుంచి తమ మీద దాడులు జరుపుతుంటే ఏదేశమైనా సహిస్తుందా? దాడులపాలని అమెరికా– ఇజ్రాయిల్ మీద వత్తిడి తేవాల్సిన జిసిసి ఇరాన్‌కు హెచ్చరికలు చేస్తే ఉపయోగం ఉండదు. ఈ కూటమి బలహీనతలను ఆధారంగా చేసుకొని అమెరికా తెగబడుతోంది. దాన్ని నమ్ముకొని ఇరాన్‌పై దాడుల్లో భాగస్వాములైతే అంతకన్నా తప్పిదం వేరే ఉండదు. తమకు అమెరికా శత్రువు తప్ప గల్ఫ్ దేశాలు కాదని కొద్ది రోజుల క్రితమే టెహరాన్ స్పష్టం చేసింది. అందువలన తమ పలుకుబడిని ఉపయోగించి ఇతర దేశాలను కూడా అమెరికా మీద వత్తిడి తెస్తేనే తమకూ, ప్రపంచానికి ప్రయోజనమని అవి గుర్తించాలి. ఇరాన్ హెచ్చరించినట్లుగా బాబ్ అల్ మండాబ్ జలసంధి సంక్షోభంలోకి వెళితే దానికి పూర్తి బాధ్యత అమెరికా–ఇజ్రాయిల్‌దే. వాటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతిస్తున్న దేశాలదేనని చెప్పక తప్పదు.

# కామారెడ్డిలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కామారెడ్డి జిల్లా – 27 మార్చ్,(మహా ప్రభ)**
కామారెడ్డి లో శ్రీ సరస్వతి విద్యా మందిర్ అంటేనే విద్య కు ఒక గుడి లాంటిది, మరియు హిందూ సంప్రదాయాల కు నెలవు, కావున ఈ రోజు ఘనంగా శ్రీరామనవమి మరియు శ్రీ సరస్వతీ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, జిల్లా కేంద్రం స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హై స్కూల్ కామారెడ్డి లో శుక్రవారం రోజున జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆలపించిన గీతాలు, భజన కార్యక్రమం చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కూడా భక్తి శ్రద్ధలతో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పాపయ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముల యొక్క గొప్పతనం గురించి వివరించారు. శ్రీరాముడు అందరికీ ఆదర్శమని, సత్యవాక్కు పరిపాలకుడని తెలిపారు. శ్రీరాముని యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్వత్ సమితి సభ్యులు శ్రీ అశోక్ రావు , ఎస్ఎన్ చారి, కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్ , గోపాలకృష్ణ , సురేందర్ రెడ్డి , శ్రీ రఘు కుమార్ , సిరిగాదా శంకర్ , రాజేందర్ గౌడ్ , పాఠశాల ప్రధానాచార్యులు, నల్ల నాగభూషణం , అకాడమిక్ ప్రిన్సిపల్ నాగేష్,ఆచార్య బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

**-శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి**
**-లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనది**
**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ మార్చి 27( మహాప్రభ)**
దేవరకొండ పట్టణంలో శుక్రవారం కన్నుల పండుగగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది, శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయంలో,4వ వార్డులో హరిహర దేవస్థానంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

# రామక్కపేటలో కన్నుల పండుగగా సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం.....

**దుబ్బాక – మార్చ్ 27 (మహాప్రభ)**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో, సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకొని, సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ముత్యాలు చేశారు , అలాగే అన్న ప్రసాద వితరణ



చేపట్టారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల అందరి ఆశీస్సులతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, సీతారాముల ఆశీర్వాదంతో రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు . కళ్యాణ మహోత్సవానికి , అన్న ప్రసాద వితరణకు దాతలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాశీ , ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుంకోజి మనోజ్, వైస్ చైర్మన్ పెంబర్తి భాస్కర్ , సభ్యులు సర్పంచ్ కొండా విఠోబా , ఉప సర్పంచ్ సరిదే రవళి భాను , గ్రామపంచాయతీ పాలకవర్గం , గ్రామ పెద్దలు , యువత రామ భక్తులు పలువురు పాల్గొన్నారు .

# నవజాత శిశువు కు ప్లేట్లెట్స్ దానం

**/కోరుట్ల మార్చి 27: (మహాప్రభ)**
కరీంనగర్ పట్టణంలోని ప్రతి మ హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్న బెల్లంపల్లి పట్ట ణానికి చెందిన అంజలి అ ను మహిళకు అత్యవ సరం గా 7నెలలకు డెలివరీ చె య్యగా పుట్టిన బాబుకు అత్యవ సర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ ప్లేట్లెట్స్ ఎక్కిం చాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ వాళ్ళది వేరే ఊరు కా వడం వలన కరీంనగర్ లో వాళ్లకు ఎవరు డోనర్స్ దొర కక బాధపడుతూ ఉండగా అదే సమయంలో ఒపెన్ హా ర్ట్ సర్జరీ పేషెంట్ కు రక్తం ఇ ప్పించడానికి మెట్ పల్లి నుం డి కరీంనగర్ లోని ఏం జి ఆర్ బ్లడ్ బ్యాంక్ కి డోనర్స్ ని



తీసుకొని వెళ్లగా ఈ పే షెంట్ గురించి సమాచారం తెలుసు కున్న ఎనుగందుల ఉదయ్ కుమార్ మెట్ పల్లి ప్లేట్లెట్స్ ఇవ్వ డం జరిగింది. శ్రీ రామనవమి సం దర్భంగా ఆ బాబు తొందరగా కో లుకోవాలని ఆ సీతరాముల వారి ని కోరుకోవడం జరిగింది.

## కనుల పండుగగా అంగరంగ వైభవంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం





**తూప్రాన్, మార్చి 27. (మహా ప్రభ)**
చైత్ర శుద్ధ నవమి సందర్భంగా శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని తూప్రాన్ పట్టణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం శ్రీ సీతా రాముల కళ్యాణాన్ని మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్ దంపతులు వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు సలాక రాజేశ్వర శర్మ, మనోహర్ చారి, ఉదయ్ కుమార్ శర్మ లు శాస్త్రోక్తంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన దేవాలయం, విద్యుత్ దీపాల కాంతులతో మరింత శోభాయమానంగా కనిపించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా, ఆదర్శ పురుషుడిగా నిలిచిన వాడని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పండితులు పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకోవడం ద్వారా కుటుంబ సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. ముందుగా శివాలయం నుంచి ప్రత్యేక అలంకరణ తో ట్రాక్టర్ పై సీతా రాముల విగ్రహాలను ఊరేగించి మంటపానికి తీసుక వచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్ లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయక్, ఏర్పుల సత్యలింగం, సి.అర్.విజయేంద్ర రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తూప్రాన్ ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందు జాగ్రత్త చర్య గా ప్రత్యేక పోలీస్ బలగాలు మోహరించి శాంతి యుత వాతావరణంలో స్వామి వారి కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## తూప్రాన్‌లో గంటలోనే 9

# తులాల బంగారం రికవరీ

**తూప్రాన్, మార్చి 27.(మహా ప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ పోలీసుల చురుకైన చర్యలతో కేవలం గంట వ్యవధిలోనే సుమారు 9 తులాల బంగారం రికవరీ చేయబడింది.
ఈరోజు ఉదయం డయల్ 100కు అందిన సమాచారం మేరకు, బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో ఒక వ్యక్తి తన బ్యాగ్‌ను కోల్పోయినట్లు, అందులో సుమారు 9 తులాల బంగారం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.వెంటనే స్పందించిన తూప్రాన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో, ఫిర్యాదుదారు మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తూ బ్యాగ్‌ను సైడ్ హ్యాండిల్‌కు వేలాడదీసి తీసుకెళ్తుండగా, అది ప్రమాదవశాత్తు





కింద పడి పోయినట్లు తెలిసింది. పోలీసులు వెంటనే పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో బ్యాగ్ ఒక స్పీడ్ బ్రేకర్ వద్ద పడిపోయి, అక్కడి నుంచి ఒక వ్యక్తి దాన్ని తీసుకెళ్లినట్లు గుర్తించారు. తక్షణమే ఆ వ్యక్తిని గుర్తించిన పోలీసులు అతని వద్దకు చేరుకోగా, అతను తన వద్ద బ్యాగ్ ఉన్నట్లు స్వయంగా తెలిపాడు. పరిశీలించగా అందులో ఉన్న రెండు బంగారు చైన్‌లు (సుమారు 9 తులాలు)ను స్వాధీనం చేసుకుని యజమానికి అప్పగించారు.పోలీసుల వేగవంతమైన చర్యలతో కేవలం ఒక గంటలోనే మొత్తం ఆస్తి రికవరీ కావడం విశేషం. ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ పోలీసు సిబ్బందిని అభినందించారు.అలాగే నిజాయితీగా బంగారం అప్పగించిన నాగరాజు, కృష్ణలను శాలువాలతో సన్మానించారు.

# దాహంపై దందా..?




-నీటి బోర్డు పేరుతో నగరంలో దందా..!
-నకిలీ ట్యాంకర్లతో ప్రజల దోపిడి.!
-అనధికార బుకింగ్ చేస్తే కఠిన చర్యలు
-మోసగాళ్లపై క్రిమినల్ కేసులు ఖాయం..
-జైలు శిక్ష తప్పదని అధికారుల హెచ్చరిక.!
-అధికారిక మార్గాలకే ప్రాధాన్యం ఇవ్వాలి.?

**హైదరాబాద్ – మార్చి 27 – ( మహాప్రభ )**
హైదరాబాద్ నగరంలో నీటి కొరతను అవకాశంగా మలుచుకున్న మోసగాళ్లు ట్యాంకర్ బుకింగ్ పేరుతో ప్రజలను బలితీసుకుంటున్నారు. జలమండలి పేరును అడ్డంగా పెట్టుకుని నకిలీ ట్యాంకర్లతో డబ్బులు వసూలు చేస్తూ దందా సాగిస్తున్నారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టి ముందస్తు చెల్లింపులు తీసుకుని పరారవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఈ మోసాలపై అప్రమత్తమైన జలమండలి అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అధికారిక అనుమతి లేకుండా ట్యాంకర్లు నడపడం, బుకింగ్ తీసుకోవడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.
ప్రజలు కూడా నిర్లక్ష్యం చేస్తే నష్టపోవాల్సిందేనని



అధికారులు సూచిస్తున్నారు. గుర్తింపు లేని వ్యక్తులకు డబ్బులు చెల్లించడం, అనధికార నంబర్ల ద్వారా ట్యాంకర్లు బుక్ చేయడం ప్రమాదకరమని పేర్కొన్నారు. జలమండలి అధికారిక వెబ్‌సైట్ లేదా గుర్తింపు పొందిన సేవల ద్వారానే బుకింగ్ చేయాలని స్పష్టం చేశారు. నీటి కొరత పెరిగిన కొద్దీ ఈ మోసాలు విస్తరిస్తుండటంతో విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగాయి. నకిలీ ట్యాంకర్లపై దాడులు, అక్రమ కనెక్షన్లపై కేసులు నమోదు చేస్తూ కట్టడి చర్యలు ప్రారంభించాయి. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టాలంటే ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధమని అధికారులు చెబుతున్నారు. అనుమానాస్పద ట్యాంకర్లు, వ్యక్తులపై వెంటనే సమాచారం అందించాలని కోరుతున్నారు. లేదంటే "నీళ్ల కోసం ఇచ్చిన డబ్బు... మోసగాళ్ల జేబుల్లోకి పోతుంది" అన్న హెచ్చరిక ఇప్పుడు నగరంలో గట్టిగా వినిపిస్తోంది.

## సూళ్లూరుపేట బాపూజీ కాలనీ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు





**మార్చ్ 27 తిరుపతి జిల్లా ( సూళ్లూరుపేట) మహాప్రభ**
సూళ్లూరుపేట పట్టణంలోని బాపూజీ కాలనీ లో శ్రీరామ నవమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో శ్రీరామ, సీత, లక్ష్మణ స్వామివార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి, పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ కళ్యాణం కార్యక్రమం వైభవంగా జరిపారు. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని భక్తి గీతాలు పాడుతూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా కొనసాగించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.పై కార్యక్రమం లో ఆలయ ధర్మ కర్త గోజనపూడి శ్రీ రాములు, కార్యనిర్వహులు వల్లూరు శ్యాంసుందర్, యల్లా కృష్ణ, పెద్దిరాజులు,పొన్నయ్య, మహేష్, బెల్లం కొండా ప్రసాద్ పాల్గొన్నారు.


# రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

**కామారెడ్డి, మార్చి 27: (మహాప్రభ)**
జిల్లాలోని బడా కసాఫ్ గల్లీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం, రాత్రి సుమారు 11 గంటల సమయంలో పిల్లర్ నెంబర్ 513/4 వద్ద సుమారు 50--55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి గుర్తుతెలియని రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించకపోవడంతో ఆయన



వివరాలు తెలియరాలేదు. ఈ మేరకు ఎవరైనా వ్యక్తి గల్లంతైనట్లు ఫిర్యాదు చేసినట్లయితే లేదా సమాచారం తెలిసిన వారు వెంటనే రైల్వే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రైల్వే ఎస్సై సాదు లింబాద్రి తెలిపారు. సంప్రదించవలసిన నంబర్: 8712658614..

# ఘనంగా కల్యాణ వేడుక



**పాపన్నపేట, మార్చి 27( మహా ప్రభ)**
కొత్తపల్లిలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. శుక్రవారం గ్రామం లోని హనుమాన్ ఆలయంలో సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. ఈ వేడుకలో భక్తులు జై శ్రీరామ్ నామస్మరణతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపారు.గ్రామ సర్పంచ్ పద్మ జగన్, నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**కరీంనగర్ రూరల్, మార్చి 27( మహా ప్రభ)**



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్పందన అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్.సి యువశక్తి సభ్యులు ఆహార పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు వెల్పుల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆర్.సి యువశక్తి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లయన్ మిడిదొడ్డి కపిల్ మాధవ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్, ప్రభు, చంద్రం, దిలీప్, అమర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్కల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా







**తాడ్వాయి– మార్చి 27:(మహాప్రభ)**
తాడ్వాయి మండలం కన్కల్ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన వార్షిక కళ్యాణోత్సవం శుక్రవారం భక్తుల మధ్య ఘనంగా జరిగింది. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. పూజారులు వేద, మంత్రోచ్చారణల మధ్య శ్రీరాముడు––సీతమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలతో దేవాలయం అందంగా ముస్తాబై, భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించింది. కళ్యాణ వేడుకలను దర్శించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తుల కోరికలు నెరవేరాలని దేవుడిని ప్రార్థిస్తూ, శాంతి––సమృద్ధులు నెలకొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు.

## కళ్యాణోత్సవంలో బెల్లం పాయసం వితరణ.



**మెదక్ జిల్లా మార్చి 27 (మహాప్రభ)**
శ్రీ రామ నవమి పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. కన్నుల పండువగా జరిగిన సీతారాముల కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులకు బండ నరేష్ రామతీర్థం (బెల్లం పాయసం) వితరణ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల దాహార్తి తీర్చడానికి బెల్లం పాయసం అందించడం చాలా సంతోషానిచ్చిందని నరేష్ పేర్కొన్నారు. రాములోరి సేవలో తరించడంతో మరువలేని ఆనందాన్నిచ్చిందని నరేష్ పేర్కొన్నారు. ఆయనతో పాటు పొట్ల చెరువు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకరించిన భక్తులకు , మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చాకరిమెట్ల లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**శివంపేట, మార్చి 27(మహాప్రభ)**
శివంపేట్ మండలం చిన్న గొట్టిముక్కల గ్రామం చాకరిమెట్లలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం అంతట భక్తి వాతావరణం నెలకొంది. భక్తులకు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు అందించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# 102 సేవలు గర్భిణీలకు ఆదర్శంగా నిలిచాయి

-హాస్పిటల్ లో చేర్చడమే కాదు...
- క్షేమంగా ఇంటికి చేర్చడమే లక్ష్యంగా




**దుబ్బాక – మార్చి 27 (మహాప్రభ)**
102 సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి. గర్భిణీ స్త్రీలను హాస్పిటల్ కి చేర్చడంలో , ప్రస్తుతం తర్వాత తల్లి బిడ్డని ఇంటికి చేర్చడంలో విశేష స్పందన లభిస్తుంది , ఈ సేవలు ప్రజలకు నమ్మకంగా నిలుస్తున్నాయి , మార్చ్ 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 25597 లబ్ధిదారులను ఇంటికి చేర్చడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ మేనేజర్ మార మల్లేష్ లు ఈ సేవలపై హర్షం వ్యక్తం చేశారు , ప్రజలు కూడా 102 సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంతో ఆనందశీ పడుతున్నారు , నాడు గర్భిణీ స్త్రీ హాస్పిటల్ కి పోదామంటే ఆటో లేదా ఆర్టీసీ బస్సు దిక్కవ్వు , ప్రస్తుతం 102 సేవలు ప్రారంభించిన అనంతరం గర్భిణీ స్త్రీని ఆసుపత్రికి చేర్చడం , ప్రసవం తరువాత క్షేమంగా ఇంటికి చేర్చడంతో పేదలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు .

## కనుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక...



**శివంపేట,మార్చి 27 (మహాప్రభ):**
ప్రసిద్ధ పురాతన దేవాలయమైన కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల మధ్య రంగురంగుల పుష్పాలతో అలంకరించిన కళ్యాణ మండపంపై అభిజిత్ లగ్నంలో కళ్యాణ వేడుక ప్రారంభించారు. వేద పండితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, వామన శర్మ రాఘవేంద్ర శర్మ, శ్యామ్ సుందర్ శర్మ మరియు కోదండరామస్వామి దేవాలయ పూజారి చందు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సుమారుగా 1500 మందికి భక్తుల సౌకర్యార్థం స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకకు వచ్చిన భక్తులకు చలువ పందిరి మంచినీటి సౌకర్యం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు శ్రీకోదండరామస్వామి భక్తులు తదితరులు కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు.



**మెదక్ జిల్లా మార్చి 27 (మహాప్రభ)**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు మెదక్ టౌన్‌లోని శ్రీ కోదండ రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ కి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీరాముడిని దర్శించుకుని జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, జిల్లాలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో ఐక్యత, శాంతి వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం అర్చకులు ఎస్పీ కి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ సీఐ మహేష్, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పెట్రోలు తాగి, చికిత్స పొందుతూ యువకుడు మృతి



**దుబ్బాక మార్చి 27 (మహాప్రభ)**
మద్యం మత్తులో పెట్రోల్ తాగిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన దుబ్బాక మండలం లచ్చపేట శివారులో గురువారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ ఐ, కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన ఎండి, ఫయాజ్ (22) తన యువకుడు ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ, మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 16న దుబ్బాక పురపాలికలోని లచ్చపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వెనుక మద్యం మత్తులో తన ద్విచక్ర వాహనంలోని పెట్రోల్ తాగి , స్నేహితుడు రాజుకు సమాచారం అందించాడు , కుటుంబ సభ్యుడు ఎండి ఫయాజ్ చికిత్స నిమిత్తం దుబ్బాక , సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు , అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా, ఆసుపత్రికి తరలించారు , అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి ఎండి ఫయాజ్ మృతి చెందాడు. మృతుని చిన్ననాన ఎండి ఫారుక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## రామాయంపేటలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం



**రామాయంపేట మార్చి 27 మహాప్రభ**
ఈరోజు రామాయంపేట పట్టణంలో దత్తాత్రేయ గుడిలో సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలందరూ ఈ యొక్క కళ్యాణోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున గుడి వద్దకు చేరుకొని కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అలాగే మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దీనికి దత్తాత్రేయ ఆలయ కమిటీ సభ్యులు విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు

## ఖిల్లా బజార్‌లో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**దేవరకొండ మార్చి 27 ( మహాప్రభ)**
దేవరకొండ ఖిల్లా బజార్‌లోని శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పుణ్య కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆలయాన్ని అందంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజలు, హారతులు ఘనంగా పెంచడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించబడింది. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు, ఎంతో కృషి చేశారు. ఈ మహోత్సవం భక్తి, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలిచిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



# ఎలక్ట్రిసిటి వృత్తి పక్కన పెట్టి ఇసుకు దందాను మొదలు

## ఇసుక దందాలో మునిగిన ప్రభుత్వ ఉద్యోగి కప్రయిపల్లి ఎలక్ట్రిసిటి లైన్ మెన్ తుప్పతి కృష్ణమూర్తి

**యాదాద్రి భువనగిరి జిల్లా - మార్చ్ 27 ( మహాప్రభ )**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా వ్యవహారం మరోసారి వెలుగులోకి రావడంతో ప్రభుత్వ యంత్రాంగంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడ్డగూడూర్ మండల పరిధిలోని ధర్మారం బిక్కెరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న తూప్పతి కృష్ణమూర్తి (48)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అడ్డగూడూర్ గ్రామానికి చెందిన కృష్ణమూర్తి ప్రస్తుతం ఆత్మకూరు మండలం కప్రరాయిపల్లి సబ్‌స్టేషన్‌లో లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు అడ్డగూడూర్ ఎస్ఐ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా,ఇంజిన్ నెంబర్ TG309180 గల ట్రాక్టర్ తో ఇసుక తరలిస్తున్న కృష్ణమూర్తిని పట్టుకున్నారు.అనంతరం అతనిపై అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌లో FIR నంబర్ 36/2026గా కేసు నమోదు చేశారు.భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 303(2)తో పాటు మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ (MMDRA) చట్టంలోని సెక్షన్ 21(1) కింద కేసు నమోదు చేసి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలించడం తీవ్ర నేరమని అధికారులు పేర్కొన్నారు.

**- కేసు నమోదు అయిన చర్యలు శూన్యం**

అయితే కేసు నమోదు అయినప్పటికీ సంబంధిత శాఖ ఉన్నతాధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగి నేరంలో పట్టుబడినప్పటికీ సస్పెన్షన్ లేదా శాఖాపరమైన చర్యలపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

**కాసులకు కక్కుతి పడుతున్న అధికార ఘనం..?**

స్థానికుల సమాచారం ప్రకారం, గతంలో కూడా ఇదే లైన్‌మన్‌పై అనేకసార్లు అక్రమ ఇసుక రవాణా, ఇతర భూ దందాల కేసులు నమోదైనట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసులు నమోదు అవుతునప్పటికి మళ్లీ అదే దందాను కొనసాగించడం అతని నిత్యకృత్యంగా మారిందని ఆరోపిస్తున్నారు అధికారులకు డబ్బులు అందిస్తే కేసులు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదనే ధైర్యంతోనే అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.
ఇలాంటి పరిణామాలు అక్కడ జరుగుతున్న వ్యవస్థపై తీవ్ర అనుమానాలు కలిగిస్తున్నాయి.

**అధికార అండదండలే కారణమా**

అక్రమ ఇసుక మాఫియాకు కొందరు అధికారుల అండ ఉందా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. కాసులకు కక్కుర్తి పడుతున్న ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.
ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం జరుగుతుండటంతో పాటు వాగులు, నదులు పర్యావరణపరంగా దెబ్బతింటున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగర్భ జలాల స్థాయి పడిపోవడం, భూక్షయం వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. గతం లో లైన్మెన్ పై నమోదు అయిన కేసుల వివరాలు చుస్తే ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ చేపట్టాలని, నిందితుడి తక్షణమే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు,స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
అక్రమ కార్యకలాపాల్లో పలుమార్లు పట్టుబడిన సదరు లైన్‌మన్‌ను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**మహాప్రభ స్పెషల్**





# పట్టణ అభివృద్ధికై పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం



**అచ్చంపేట, మార్చి 27 ( మహాప్రభ)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్, కమిషనర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ రూపొందించామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని పేర్కొన్నారు.పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, కమిషనర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనాజ్ పూర్ గ్రామంలో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 27 ( మహాప్రభ)**
గాయత్రి నగర్ లోని శ్రీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రాములవారి కళ్యాణం లో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి - లాస్య రెడ్డి దంపతులు...పెద్ద ఎత్తున హాజరైన భక్తులు..గ్రామ పెద్దలు...అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు

# పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

**-పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ పద్మాదేవేందర్రెడ్డి దంపతులు**
**-స్వామివారి దర్శించుకున్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**
**-భక్తులతో కిటకిటలాడిన శ్రీ కోదండ రామాలయం ఆలయం.**
**-మెదక్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు.**



**మెదక్ జిల్లా మార్చి 27 ( మహాప్రభ)**
తీరొక్క పందిళ్లు.. మేళతాళాల చప్పుళ్లు... ఎదుర్కోళ్లు, పూజారుల వేద మంత్రాలు... భక్తుల జయజయధ్యానాల నడుమ శుక్రవారం మెదక్ పట్టణంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి అన్ని ఆలయాల వద్ద భక్తులు బారులు తీరగా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారి తలంబ్రాల కోసం పోటీ పడ్డారు. మెదక్ లోని శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని దేవతా మూర్తులకు లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త మానవాళికి ఆదర్శపురుషుడైన జగదభిరాముడి కల్యాణ వేడుకలు కడు రమణీయంగా సాగాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ముందుగా పల్లకీ సేవలో అమ్మవారిని, స్వామివారిని ఊరేగిస్తూ... మావంశం గొప్పదంటే... మా వంశం గోప్పదని చెప్తూ.. కొందరు రామయ్య వైపు మరికొందరు సీతమ్మవారి వైపు చేరి ఎదుర్కోళ్ళ వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటలపై ప్రతిష్ఠింపజేశారు. ఆలయ అర్చకులు రక్షాబంధనాలను సీతా అమ్మవారి, రాముల వారికి అలంకరింపజేశారు. సుముహుర్తం ప్రారంభం కాగానే ఆలయ అర్చకులు నారాయణ చార్యులు, నర్సింహా చార్యులు, వెంకట చార్యులు,వేద పండితులు వైద్య శ్రీనివాస్ శర్మ, కృష్ణారావు, శ్రీవాండ్ల కృష్ణమూర్తి , దమన్నగారి ప్రసాద్, రాయి కోటి పండిత్ రావు, శ్రీవాండ్ల సాయిబాబా, లక్ష్మణరావు, శ్రీనివాస్ చారి మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణం నయనానందకరంగా సాగింది. ఈ మహాకత్రవును వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసింది. భజన మండలి ఆలపించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా రామనామ స్మరణతో భక్తి పారవశ్యంతో మార్మోగింది. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవతామూర్తులకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి, పూజలో పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి దంపతులు కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారిని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నేత కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్ తదితరులు ఏర్పాట్లు చేశారు. పట్టణ సీఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు చంద్రపాల్, మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు గంగా మణి, హరిత, లక్ష్మీ, రాజమణి , వెంకటరమణ,ఆంజనేయులు, శివరామ కృష్ణ, రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు యాచం బాల్ రాజ్ నగరం మల్లేశం నందిని శ్రీనివాస్, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, బద్రినాథ్, గోపాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు వివిధ పార్టీ నేతలు, పెద్దఎత్తున భక్తులు, ప్రముఖులు తధితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు మార్చి 27 ( మహాప్రభ)**
కర్నూలు నగరంలోని మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారి పాదాలను ఆయన తలపై పెట్టుకొని తీసుకొచ్చారు. అనంతరం పూర్ణాహుతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ పాలన రామరాజ్యంలాగే ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ ఏడాది కూడా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి టీజీ శిల్పా భరత్, తల్లి టీజీ రాజ్యలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**ఆళ్లగడ్డ -మార్చి 27 (మహాప్రభ)**
ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రుద్రవరంలోని శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు కనులవిందుగా జరిగాయి.అర్చకులు విశ్వనాథ శర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక క్రతువులో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణం పూర్తికాగానే భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మారుమోగింది.






# పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణాలు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.

# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

## నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి



దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.



# తిరిగి తెలుగులో సినిమాలకు రెడీ అయిన కృతి శెట్టి

కృతి శెట్టి ఈ చిన్నది తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.అంతకు ముందు కార్తీ హీరోగా నటించిన నా పేరు శివ సినిమాలో ఇలా కనిపించి అలా వెళ్తుందని టాక్. కానీ అది నిజం కాదు. ఇక ఇప్పుడు ఆమె హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవలే కార్తీ హీరోగా నటిస్తున్న సినిమాలో ఆయన సరసన హీరోయిన్ గా చేసిందివాతియార్ అనే సినిమాలో కార్తీకి జోడీగా కృతిశెట్టి నటించింది. అలాగే జయం రవితో ఓ సినిమా చేస్తుంది. ఆ మధ్య ఈ సినిమా నుంచి ఓ సాంగ్ విడుదల చేశారు. ఆ సాంగ్ సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ లో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్, కళ్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న సినిమాలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలో కీర్తిసురేష్ మరో హీరోయిన్ గా నటిస్తుంది. కాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కృతి రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది.

# ఆరేళ్ల విరామం తర్వాత..



మంగళూరు సోయగం పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచిరోజులొచ్చాయి. టాలీవుడ్‌లో పునర్వైభవం కోసం ప్రయత్నిస్తున్న ఈ భామకు భారీ ఆఫర్లువస్తున్నాయి. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్‌తో ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నదీ భామ. తాజా సమాచారం ప్రకారం వెంకటేష్-త్రివిక్రమ్ 'ఆదర్శకుటుంబం'లో పూజాహెగ్డే ఓ ప్రత్యేకగీతంలో నర్తించనున్నట్లు తెలిసింది.త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అల వైకుంఠపురములో, అరవింద సమేత వీరరాఘవ చిత్రాలు తెలుగులో పూజాహెగ్డే కెరీర్‌కు మంచి బ్రేక్‌నిచ్చాయి. ఈ నేపథ్యంలో దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత త్రివిక్రమ్ సినిమాలో పూజాహెగ్డే నటించనుంది. ఐటెంసాంగ్ కోసం చిత్రబృందం ఇటీవలే పూజాహెగ్డేను సంప్రదించగా ఆమె అంగీకరించినట్లు తెలిసింది. వెంకటేష్, పూజాహెగ్డేలపై ఈ స్పెషల్ సాంగ్ తెరకెక్కించబోతున్నారు. గతంలో వెంకటేష్ 'ఎఫ్-3'లో పూజాహెగ్డే స్పెషల్‌సాంగ్‌లో నర్తించిన విషయం తెలిసిందే. 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.

# నాగబంధం ఆగమనం అప్పుడే..



ప్రసిద్ధ దేవాలయాల్లో నిక్షిప్తమై ఉండే నేలమాళిగలు, వాటితో దాగుండే నిధి నిక్షేపాలు, వాటి వెనుక రహస్యాలు, దైవ నిర్ణయాలు.. తదితర అంశాల మేలుకలయికగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. ఈ సినిమాను జూలై 3న విడుదల చేసేందుకు మేకర్స్ నిర్ణయించారు. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ని గురువారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో హీరో విరాట్‌కర్ణ రెండు రకాల గెటప్స్‌లో కనిపిస్తుండటం విశేషం. పోస్టర్ పై భాగంలో శివాంశ సంభూతునిగా శక్తివంతమైన రూపంలో కనిపిస్తున్న విరాట్‌కర్ణ.. పోస్టర్ కిందిభాగంలో మోడ్రన్‌లుక్‌లో హైస్టైలిష్‌గా దర్శనమిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయని, రిలీజ్ డేట్ ఖరారు కావడంతో ప్రచారం మరింత వేగవంతం చేయనున్నామని, భారీ నిర్మాణ విలువలతో విలక్షణమైన ఇతివృత్తంతో రానున్న ఈ చిత్రం ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందని మేకర్స్ తెలిపారు. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జునైద్ కుమార్–అభే, నిర్మాణం: చీ×ఖ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com